క్లుప్తంగా

విద్యార్థులకు పోటీలు



వ్యాసరచన పోటీలు పర్యవేక్షిస్తున్న వర్సిటీ బోధకులు

ఎచ్చెర్ల క్యాంపస్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయంలో శ్రీ కళాకాంత్ ఫౌండేషన్ విద్యార్థులకు గురువారం పలు పోటీలు నిర్వహించారు. ఐ లవ్ ఇండియా కాన్సెప్ట్‌తో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాలతో విద్యార్థుల్లో దేశభక్తి, క్రమశిక్షణ పెరుగుతుందని ఎగ్జామినేషన్ రీవాల్యూయేషన్ డీన్ డాక్టర్ ఎం.అనురాధ అన్నారు. అనంతరం 'నేను నా దేశాన్ని ఎందుకు ప్రేమించాలంటే..' అన్న అంశంపై వ్యాసరచన, వక్తృత్వ పోటీలు, ఐ లవ్ ఇండియా అనే అంశంపై చిత్రలేఖనం, పాటల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీ కళాకాంత్ ఫౌండేషన్ ప్రతినిధులు బి.శ్రీనివాస్‌రాజు, కె.వేణుగోపాల్, న్యాయ నిర్ణేతలుగా అసిస్టెంట్ ప్రిన్సిపాల్ డాక్టర్ రమణమూర్తి, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ జేకేఎల్ సుజాత, డాక్టర్ దంతులూరి వనజ పాల్గొన్నారు.

నేడు ఆలయ ప్రతిష్ఠాపనోత్సవం



పార్వతమ్మ పేరంటాలు ఆలయం

జి.సిగడాం: మండలంలోని జాడ గ్రామంలో శుక్రవారం పార్వతమ్మ పేరంటాల ఆలయ ప్రతిష్ఠాపన మహోత్సవాలు జరుగుతాయని కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం ప్రత్యేక పూజలు, మధ్యాహ్నం అన్నదానం నిర్వహిస్తామని పేర్కొన్నారు.

బాధిత కుటుంబానికి రూ.రెండు లక్షలు అందజేత



ధనలక్ష్మికి చెక్కు అందజేస్తున్న దృశ్యం

జి.సిగడాం: మండలంలోని ఆనందపురం–వాండ్రంగి గ్రామాల సమీపంలో గత నెల 21న కాలేజ్ బస్సు ఢీకొని తమ్మినాయుడుపేటకు చెందిన సీపాన లోకనాథం మృతి చెందిన సంగతి తెలిసిందే. ధవళపేటలో ఉంటున్న మృతుడి అత్తవారు బస్సు యజమానిని కలిసి కుటుంబ పరిస్థితిని వివరించగా రూ.2లక్షలు అందించేందుకు అంగీకరించారు. తమ్మినాయుడుపేటలో ఉన్న లోకనాథం భార్య ధనలక్ష్మికు గురువారం జి.సిగడాం మండల వైఎస్సార్ సీపీ నాయకుడు, న్యాయవాది పేడాడ శ్రీరామమూర్తి చేతుల మీదుగా ఈ చెక్కును అందించారు. కార్యక్రమంలో పేడాడ సత్తిరాజు, పేడాడ స్వాతికుమార్, మొదలవలస రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ఆరుద్ర నక్షత్ర పూజలు



ప్రత్యేక అలంకరణలో ఉమాజఠలేశ్వరుడు

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని నక్కవీధి ఉమాజఠలేశ్వరస్వామి దేవాలయంలో గురువారం భక్తిశ్రద్ధలతో ఆరుద్ర నక్షత్ర పూజలు నిర్వహించారు. శివుని జన్మనక్షత్రం కావడంతో అర్చకులు అశ్వినీకుమార్, మహేష్ ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేకాలు, అర్చనలు చేసి పుష్పాలతో అలంకరించారు.

గుడ్ టచ్ బ్యాడ్‌టచ్‌పై అవగాహన



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎంఎస్‌కే

లావేరు: మండలంలోని సుభద్రాపురం, రావివలస ప్రభుత్వ పాఠశాలల్లో గురువారం గుడ్ టచ్ బ్యాడ్‌టచ్‌పై తాళ్లవలస సచివాలయం ఎంఎస్‌కే ఎన్.కామేశ్వరీ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆరోగ్యంగా ఉండటానికి విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. మంచి పౌష్టికాహారం తీసుకోవాలని, పరిశుభ్రంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సుధాకర్ గెలుపే లక్ష్యం



రణస్థలం: సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిరణ్, పరిశీలకుడు నాయుడుబాబు

- ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్, పరిశీలకుడు నెక్కల నాయుడుబాబు



ఎచ్చెర్ల క్యాంపస్: ఫరీదుపేటలో ఓటర్లకు కరపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

రణస్థలం: ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ బరిలో ఉన్న వైఎస్సార్‌సీపీ మద్దతు అభ్యర్థి సీతంరాజు సుధాకర్ గెలుపే లక్ష్యంగా ప్రతి బూత్ ఏజెంట్ పని చేయాలని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్, నియోజకవర్గ పరిశీలకుడు నెక్కల నాయుడుబాబు అన్నారు. రణస్థలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎచ్చెర్ల నియోజకవర్గంలోని నాలుగు మండలాల నాయకులు, పోలింగ్ బూత్ ఏజెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి పట్టభద్రుని ఓటరు వద్దకు వెళ్లి సీఎం జగన్‌మోహన్ రెడ్డి ప్రజలకు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి పనులను వివరించాలని చెప్పారు. వైఎస్సార్ సీపీ పాలనలో సుమారు 4 లక్షల ఉద్యోగాలు కల్పించారని, ఫీజు రీయింబర్స్‌మెంట్ రూపంలో ఎంతో మంది పేద పిల్లలకు ఉన్నత చదువులకు అవకాశం కల్పిస్తున్నారని వివరించారు. పారిశ్రామిక రంగం అభివృద్ధికి నూతన సంస్కరణలు తీసుకువచ్చారని చెప్పారు. వీటన్నింటినీ పట్టభద్రులకు వివరించాలని సూచించారు. కార్యక్రమంలో రణస్థలం, లావేరు, జి.సిగడాం జెడ్పీటీసీ సభ్యులు టొంపల సీతారాం, మీసాల సీతంనాయుడు, కాయల వెంకటరమణ, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయికుమార్, నాయకులు జరుగుళ్ల శంకరావు, సనపల నారాయణరావు, మురళీధర్‌బాబా, మీసాల వెంకటరమణ, బూరాడ వెంకటరమణ, డోల వెంకటరమణ, రొక్కం బాలకృష్ణ, మీసాల శ్రీనివాసరావు, లుకలాపు శ్రీనివాసరావు, దేశెట్టి తిరుపతిరావు, మహంతి పెదరామినాయుడు, చిల్ల వెంకటరెడ్డి, చినరామునాయుడు, రెడ్డి విశ్వేశ్వరరావు, గొర్లె అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

విద్యావంతులు మద్దతివ్వాలి..

ఎచ్చెర్ల క్యాంపస్: ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కు పట్టభద్రులు మద్దతు ఇవ్వాలని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ విజ్ఞప్తిచేశారు. ఫరీదుపేట, ఎచ్చెర్ల, చిలకపాలెం గ్రామాల్లో గురువారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీలో కీలకమైన ప్రజాసంక్షేమ నిర్ణయాలు తీసుకోవాలంటే శాసన మండలిలో మెజారిటీ అవసరమన్నారు. విద్యావంతులు అధికంగా ఉన్న పట్టణ ప్రాంతాల్లో జరిగిన ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ఏకపక్ష విజయం సాధించిందని, ఇదే స్ఫూర్తితో ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ పట్టభద్రులు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం కృషిచేస్తున్న ప్రభుత్వంపై ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని విమర్శించారు. కార్యక్రమంలో ఎంపీపీ మొదలవలస చిరంజీవి, నాయకులు, ప్రజాప్రతినిధులు జరుగుళ్ల శంకరరావు, సనపల నారాయణరావు, మూగి శ్రీరాములు, మాడుగుల మురళీధర్ బాబా, తండ్యాన లక్ష్మణరావు, దొంక వెంకటరమణ, చిలక సన్యాసప్పడు, సత్తారు గోపి, మొదలవలస కృష్ణారావు, దుంప చిన్నారెడ్డి, కారి తాతారావు, గుండ రవి, బోర గోవిందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విలువలతో కూడిన విద్య అవసరం



నృత్య ప్రదర్శనలతో ఆకట్టుకున్న చిన్నారులు



స్కౌట్స్ గైడ్స్‌ను అభినందిస్తున్న డీఈఓ, స్కూల్ ప్రతినిధులు

శ్రీకాకుళం న్యూకాలనీ: విలువలతో కూడిన విద్యను అందించడంలో న్యూ సెంట్రల్ స్కూల్ ముందంజలో ఉంటుందని జిల్లా విద్యాశాఖాధికారి గార పగడాలమ్మ అన్నారు. శ్రీకాకుళం పీఎన్ కాలనీలోని న్యూ సెంట్రల్ స్కూల్ 29వ వార్షికోత్సవం గురువారం ఘనంగా జరిగింది. పాఠశాల డైరెక్టర్లు పి.శ్రీకాంత్, పి.శ్రీదేవి మాట్లాడుతూ విద్యార్థుల ప్రగతిని వివరించారు. జంబోరి(రాజస్థాన్)లో జాతీయస్థాయి శిక్షణకు 8 మంది విద్యార్థులు హాజరుకావడం గర్వకారణమన్నారు. 210 మంది విద్యార్థుల తల్లిదండ్రులు రక్తదానం చేశారని చెప్పారు. టర్కీ బాధితుల సహాయార్థం విద్యార్థులు సేకరించిన రూ.50 వేలను అధికారులకు అందజేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ పి.జగన్మోహనరావు, పాఠశాల వ్యవస్థాపకులు కె.రమాకుమారి, ప్రిన్సిపాల్ బలివాడ మల్లేశ్వరరావు, వైకుంఠరావు, సీఏ శ్రీనివాసరావు, వైకుంఠరావు, చక్రవర్తి, మూర్తి, డీవీఎస్ పట్నాయక్, స్కౌట్స్ టీచర్ బుజ్జిబాబు, నృత్యశిక్షకులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

జనరిక్ మందులపై అవగాహన



ఏడురోడ్ల కూడలి వద్ద అవగాహన కల్పిస్తున్న రెడ్‌క్రాస్ ప్రతినిధులు

శ్రీకాకుళం కల్చరల్: రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జనరిక్ మెడికల్ స్టోర్స్‌లో అన్ని రకాల మందులు తక్కువ ధరకే లభ్యమవుతున్నాయని రెడ్‌క్రాస్ చైర్మన్ జగన్మోహనరావు అన్నారు. గురువారం శ్రీకాకుళం ఏడు రోడ్ల కూడలిలోని వైఎస్ఆర్ విగ్రహం వద్ద జనరిక్ ఔషధాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షుగర్, బీపీ, గ్యాస్ట్రో తదితర దీర్ఘకాలిక రోగాలకు అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. వీటిని వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో సిబ్బంది ఎ.నర్సింగరావు, కె.సత్యనారాయణ, బి.శ్రీధర్, చిన్మయిరావు, తాతయ్య, బి.సతీష్, బేగం, ఫార్మసిస్టు ప్రియాంక, జగదీష్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమానికి కృషి



సమావేశంలో మాట్లాడుతున్న గ్రూపు సభ్యులు

లావేరు: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రైతుల పక్షపాతి అని పెదలింగాలవలస పంచాయతీ సర్పంచ్ లుకలాపు యశోద, ఏఎంసీ మాజీ డైరెక్టర్ లుకలాపు అప్పలనాయుడు అన్నారు. స్థానిక రైతు భరోసా కేంద్రంలో గురువారం సీహెచ్‌సీ గ్రూపు సభ్యులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఆర్‌బీకే పరిధిలో సీహెచ్‌సీ గ్రూపును ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గ్రూపునకు ట్రాక్టరు, దుక్కి, దమ్ముసెట్లు, రోటావేటర్ తదితర వ్యవసాయ యంత్ర పరికరాలు రాయితీపై అందిస్తున్నట్లు చెప్పారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ కె.పద్మావతి, వైఎస్సార్ సీపీ నాయకులు బొబ్బాది మాధవ్, శంబాన సూర్యారావు, బూటు నర్సింహులు, దన్నాన రమణ, జగ్గరోతు రాము, పతివాడ గురునాయుడు పాల్గొన్నారు.

కిడ్నీ రోగులకు అండగా ప్రభుత్వం



తవిటమ్మ కుటుంబ సభ్యులకు పింఛన్ అందిస్తున్న నాయకులు

లావేరు: కిడ్నీ రోగులకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అండగా నిలుస్తోందని మురపాక సచివాలయం కన్వీనర్ బాలి శ్రీనివాసనాయుడు అన్నారు. గ్రామానికి చెందిన ముగిది తవిటమ్మ కిడ్నీ వ్యాధితో బాధపడుతుండటంతో ప్రభుత్వం రూ.10వేల పింఛన్ మంజూరు చేసింది. ఆ డబ్బులను తవిటమ్మ కుటుంబ సభ్యులకు గురువారం అందజేశారు. కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ దుర్గారెడ్డి, నాయకులు పెయ్యల లక్ష్మణరావు, ముగిది అసిరినాయుడు, గొర్లె సాయికుమార్, వలంటీరు ఈశ్వర్ పాల్గొన్నారు.

ఎస్‌బీఐ బ్రాంచి ప్రారంభం



బ్రాంచిని ప్రారంభించిన ఎస్‌బీఐ అధికారులు

శ్రీకాకుళం అర్బన్: శ్రీకాకుళంలోని 80 అడుగుల రోడ్డులో ఎస్‌బీఐ బ్రాంచిని గురువారం ఎస్‌బీఐ అమరావతి సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజర్ నవీన్ కుమార్ జాహ్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎస్‌బీఐ జీఎం కృష్ణశర్మ, డీజీఎం పాండవ్ శర్మ, ఆర్ఎం టీఆర్ఎం రాజు, బ్రాంచి మేనేజర్ శ్యామల, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందనలు



ఉపకార వేతనాలకు ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న హెచ్ఎం

శ్రీకాకుళం రూరల్: కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ కంపెనీ నుంచి ప్రతిభా ఉపకార వేతనాలు అందుకున్న వప్పంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు ధర్మాన నిఖిత, చలపాక స్వాతిలను ప్రధానోపాధ్యాయుడు పేడాడ దాలినాయుడు, ఉపాధ్యాయులు గురువారం అభినందించారు. వీరిని తోటి విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ, సిబ్బంది పాల్గొన్నారు..

అక్రమాలకు పాల్పడితే చర్యలు



సమావేశంలో మాట్లాడుతున్న డ్వామా పీడీ చిట్టిరాజు

శ్రీకాకుళం పాతబస్టాండ్: ఉపాధి హామీ పథకం సిబ్బంది అక్రమాలకు పాల్పడితే నిధులు రికవరీ చేయడంతో పాటు బాధ్యులపై చర్యలు తప్పవని జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ జి.వి.చిట్టిరాజు స్పష్టం చేశారు. గురువారం డ్వామా కార్యాలయంలో జి.సిగడాం మండల సామాజిక తనిఖీ ప్రజా వేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలో ఇప్పటివరకు కూలీలకు వేతనాల రూపంలో రూ.11.90 కోట్లు, మెటీరియల్ పనుల నిమిత్తం రూ.2.80 కోట్లు వెరసి రూ 14.71 కోట్లు వ్యయం చేసినట్లు డీఆర్పీ వెల్లడించారు. చిన్న చిన్న పొరపాట్లు తప్ప మండలంలో ఉపాధి హామీ పథకం సక్రమంగా అమలైనట్లు చెప్పారు. కొన్ని ప్రాంతాల్లో చనిపోయిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలు నాటాల్సి ఉందన్నారు. పీడీ చిట్టిరాజు ప్రజా వేదికలో పేర్కొన్న అంశాలపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామన్నారు. సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని, జాబ్ కార్డు లేనివారిని పనికి రాకుండా చూడాలన్నారు. సగటు వేతనం పెరిగేలా సిబ్బంది దృష్టి సారించాలని ఆదేశించారు. మస్టర్ షీట్లలో దిద్దుబాట్లు ఉండకూడదని స్పష్టం చేశారు. ఎండల నేపథ్యంలో ఉదయం , సాయంత్రం వేళ పనులు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. వీఓఏలు, ఆశా వర్కర్లు, గ్రామ వలంటీర్లు, అంగన్‌వాడీ సిబ్బంది ఉపాధి పనులకు రాకూడదన్నారు. కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ అధికారి బి.లవరాజు, ఫైనాన్స్ మేనేజర్ స్వరూపరాణి, ఏపీడీ కె.లోకేష్, ఎంపీడీఓ ఎస్ .శ్రీనివాసరావు, ఎస్ఆర్పీ సింహాద్రి, పరిపాలనాధికారి ప్రసాదరావు, హెచ్ఆర్ మేనేజర్ శ్రావణ్‌కుమార్, సహాయ విజిలెన్స్ అధికారి సురేష్‌కుమార్, ఏపీఓ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా ఎన్నికల ఏర్పాట్లు



ఎచ్చెర్ల క్యాంపస్: అంబేడ్కర్ వర్సిటీలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం



జి.సిగడాం: పోలింగ్ కేంద్రంలో సౌకర్యాలు పరిశీలిస్తున్న ఆర్డీఓ శాంతి

జి.సిగడాం: ఈ నెల13న జరిగే ఉత్తరాంధ్ర పట్టభద్రుల శాసన మండలి ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని శ్రీకాకుళం డివిజనల్ ఎన్నికల అధికారి, ఆర్డీఓ బొడ్డేపల్లి శాంతి అధికారులను ఆదేశించారు. గురువారం జి.సిగడాంలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌ను ఆమె పరిశీలించారు. అనంతరం స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఎన్నికల సమయంలో విద్యుత్, తాగునీరు, మరుగుదొడ్లు, రవాణా తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. ఎన్నికల నియామవళిపై ప్రత్యేక నిఘా పెట్టాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ పప్పల వేణుగోపాలరావు, డీటీ నిర్మల, ఆర్ఐ రామచంద్రరావు, వీఆర్ఓలు భూపతి నర్సింగరావు, సిరుగుడు వినోద్‌కుమార్, శ్రీనివాసరావు, హెచ్ఎం సీర రాము తదితరులు పాల్గొన్నారు.

రెండు పోలింగ్ కేంద్రాల ఏర్పాటు..

ఎచ్చెర్ల క్యాంపస్: ఈ నెల 13న నిర్వహించనున్న ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎన్నికలకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఎచ్చెర్ల మండలంలో 28 పంచాయతీల్లో 2224 మంది పట్టభద్ర ఓటర్లు ఉన్నారు. వీరి కోసం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయంలో రెండు పోలింగ్ కేంద్రాలు సిద్ధం చేసినట్లు తహశీల్దార్ టి.సత్యనారాయణ చెప్పారు. ఎన్నికలు కమిషన్ నిబంధనల మేరకు కోడ్ అమలు చేస్తున్నట్లు తెలిపారు.

మధ్యాహ్న భోజనం నాణ్యత పరిశీలన



కోష్ట హైస్కూల్లో మధ్యాహ్న భోజనం పరిశీలిస్తున్న నాయకులు

రణస్థలం: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలని వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయికుమార్, జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం అన్నారు. మండలంలోని ఆదర్శ పాఠశాల, కోష్ట హైస్కూల్లో మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి పాఠశాలలోనే మధ్యాహ్న భోజనం చేసేలా ఉపాధ్యాయులు పర్యవేక్షించాలన్నారు. కార్యక్రమంలో రణస్థలం మండల జేసీఎస్ ఇన్‌చార్జి చిల్ల వెంకటరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు మైలపల్లి కామరాజు, మహంతి సత్యనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మెనూ అమలు తప్పనిసరి



భోజనం పరిశీలిస్తున్న అధికారులు

జి.సిగడాం: రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న జగనన్న గోరుముద్ద పథకాన్ని సమర్థంగా నిర్వహించాలని తహసీల్దార్ పప్పల వేణుగోపాలరావు, ఎంఈఓ అరసాడ రవి నిర్వాహకులకు సూచించారు. గురువారం జి.సిగడాం ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనం పరిశీలించారు. మెనూ అమలుపై ఆరా తీశారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.

కార్యక్రమంలో హెచ్ఎం సీర రాము, ఉపాధ్యాయులు ఆదిలక్ష్మి, వై.రామకృష్ణ, గుంటుకు వాసుదేవరావు, ఎస్ఎం బేగమ్, వెల్ఫేర్ అసిస్టెంట్ భవ్యశ్రీ పాల్గొన్నారు.

డ్రగ్స్‌తో జీవితం నాశనం



విద్యార్థులకు సూచనలిస్తున్న పోలీసు సిబ్బంది

శ్రీకాకుళం రూరల్: యువత డ్రగ్స్ బారిన పడి జీవితం నాశనం చేసుకోవద్దని పోలీసు సిబ్బంది సూచించారు. ఎస్పీ ఆదేశాల మేరకు మునసబుపేటలోని గురజాడ విద్యాసంస్థల్లో గురువారం స్ఫూర్తి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యుక్త వయస్సులో ఆవేశానికి లోనై నేరాలు చేస్తే జీవితం జైలు పాలవుతోందని, తల్లిదండ్రులకు తీరని శోకం మిగులుతుందన్నారు. ప్రేమ వ్యవహారాలు కట్టిపెట్టి లక్ష్యసాధనపై దృష్టి పెట్టాలన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మౌళి, మార్తాండ కృష్ణ, పోలీసు యంత్రాంగం సిబ్బంది పాల్గొన్నారు.

నిర్లక్ష్యం వల్లే ప్రమాదాలు



అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ సత్యనారాయణ

ఎచ్చెర్ల క్యాంపస్: వాహన చోదకులు చేసే చిన్న నిర్లక్ష్యం ప్రాణాలు తీస్తుందని ఎచ్చెర్ల ఎస్సై వి.సత్యనారాయణ అన్నారు. కుశాలపురంలో ద్విచక్ర వాహనచోదకులకు గురువారం రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ప్రధానంగా హెల్మెట్ ధరించకపోవటం, అతి వేగం, ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవటం, డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పారు. ఇంటి పెద్ద మరణిస్తే కుటుంబ జీవనాధారం కష్టమవుతుందని, వారిని గుర్తుకు పెట్టుకుని వాహనాలు బాధ్యతగా డ్రైవ్ చేయాలని సూచించారు.

బీజేపీ శ్రేణుల విజయోత్సవం



విజయోత్సవంలో నాయకులు

శ్రీకాకుళం న్యూకాలనీ: బీజేపీతోనే దేశాభివృద్ధి ముడిపడి ఉందని పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పూడి తిరుపతిరావు అన్నారు. ఈశాన్య రాష్ట్రాలైన త్రిపుర, నాగాలాండ్, మేఘాలయల్లో బీజేపీ విజయదుందుభి మోగించిన నేపథ్యంలో శ్రీకాకుళం నగరంలో పార్టీ నాయకులు సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు బిర్లంగి ఉమామహేశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అట్టాడ రవిబాబ్జీ, జిల్లా ప్రధాన కార్యదర్శి సీహెచ్ దుర్గారావు గాంధీ, యువ మోర్చా రాష్ట్ర కార్యదర్శి పూడి బాలాదిత్య, మండల పార్టీ అధ్యక్షుడు ఆరంగి తిరుపతిరావు, రాష్ట్ర కార్యదర్శి శవ్వాన ఉమామహేశ్వరి, రాష్ట్ర మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు జి.భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

ఆధునిక పద్ధతులతో అధిక దిగుబడులు

జి.సిగడాం: సేద్యంలో ఆధునిక పద్ధతులు పాటించడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని మండల వ్యవసాయాధికారి వై.శారద అన్నారు. గురువారం ఆనందపురం, పాలఖండ్యాం, పెంట, జాడ, డి.ఆర్.వలస గ్రామా ల్లో మొక్కజొన్న పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ అన్ని పంటల కంటే మొక్కజొన్న సాగుకు పెట్టుబడి, నీటి అవసరం తక్కువని చెప్పారు. కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ అలుగోలు లక్ష్మీనారాయణ, ముంతా హేమంత్‌కుమార్, తలచింతల కుసుమ, పొగిరి నారాయణరావు పాల్గొన్నారు.

ఎస్ఈఐఎఫ్ జిల్లా అధ్యక్షునిగా గురుగుబెల్లి

శ్రీకాకుళం న్యూకాలనీ: బలవన్మరణాలు లేని సమాజ నిర్మాణంలో భాగంగా అనేక కార్యక్రమాలు చేపడుతున్న స్పందన ఈదా ఇంటర్నేషనల్ ఫౌండేషన్(ఎస్ఈఐఎఫ్) జిల్లా కమిటీ అధ్యక్షునిగా డాక్టర్ గురుగుబెల్లి దామోదరరావు నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం ఎస్ఈఐఎఫ్ సంస్థ చైర్మన్ డాక్టర్ శామ్యూల్‌రెడ్డి, అంజిరెడ్డి ప్రకటన విడుదల చేశారు. ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ పారుపల్లి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా దూబ శ్రీనివాసరావు నియమితులయ్యారు. గుంటూరు కేంద్రంగా మూడేళ్లుగా ఈ ఫౌండేషన్ సేవలందిస్తోంది.

షిర్డీసాయికి ప్రత్యేక పూజలు



శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని రెల్లవీధిలో మంజునాథేశ్వర ద్వారకామాయి ఆలయంలో షిర్డీ సాయిని డీపీఆర్ఓ బాలమాన్‌సింగ్ గురువారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త శివాజీ దుశ్శాలువతో సత్కరించారు.

కేజీహెచ్‌లో పెన్షన్ అందజేత

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): శ్రీకాకుళం నగరంలోని కాకివీధికి చెందిన భైరి వరప్రసాద్ అనారోగ్యం కారణంగా విశాఖపట్నంలో కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్నాడు. వలంటీర్ ఎం.సురేష్ గురువారం కేజీహెచ్‌కి వెళ్లి పెన్షన్ అందించడంతో ఆనందం వ్యక్తం చేశారు.